# చంద్రశేఖర కంబారకు సత్కారం



డా.కంబారకు జ్ఞాపిక అందజేస్తున్న మాధవ్ కౌశిక్, శ్రీనివాసరావు తదితరులు

**బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే:** దశాబ్దాలుగా కన్నడ సంస్కృతిని, భారతీయ సాహిత్యాన్ని సుసంపన్నం చేయడానికి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త డా.చంద్రశేఖర్ కంబార చేస్తున్న కృషి శ్లాఘనీయమని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమీ ఆవరణలో ఆయనకు గౌరవ ఫెలోషిప్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాసరావు మాట్లాడుతూ కంబార కలం నుంచి వెలువడిన ప్రతి సాహిత్యం ఉన్నత శిఖరాన్ని తాకిందన్నారు. ఆయన ప్రతి రచనలో సమాజం పట్ల బాధ్యత, కర్తవ్యం కనిపిస్తుందన్నారు. అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ మాధవ్‌కౌశిక్ మాట్లాడుతూ కంబార సాహిత్యం, జానపదం, కవిత్వం, సినిమా, నాటకం రంగాల్లో గొప్పగా రాణించారన్నారు. ఆయనను ఫెలోషిప్‌తో సత్కరించడం సాహిత్య అకాడమీకే గౌరవం, గర్వ కారణమన్నారు. డా.కంబార కృతజ్ఞతలు తెలుపుతూ, రాయటం తనకు శ్వాశ అంత సహజమైన ప్రక్రియని, కొన ఊపిరి వరకు కొనసాగుతుందన్నారు. ప్రముఖ సాహితీ విమర్శకుడు డా.బసవరాజ్ కల్గుడి, ఆచార్య కుముద్ శర్మ, శివప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.